
# కందుకూరి వీరేశలింగం

## రచనలు - సమాలోచన



**తెలుగు శాఖ**

ఆంధ్ర విశ్వకళా పరిషత్
విశాఖపట్నం

# KANDUKURI VEERESALINGAM RACHANALU-SAMALOCHANA

# కందుకూరి వీరేశలింగం రచనలు- సమాలోచన

By@Telugu Department

ముద్రణ : 2018 - డిశంబర్

ప్రతులు : 300

వెల : రూ.300/-

ప్రతులకు : తెలుగు శాఖ
ఆంధ్ర విశ్వకళాపరిషత్
విశాఖపట్నం-03

Mail:teluguhead@gmail.com

ప్రచురణ : **సుచరిత పబ్లికేషన్స్, విశాఖపట్నం.**

ISBN : ***978-93-83729-67-8***

# విషయ సూచిక


1. వీరేశలింగం ప్రహసనాలు - సంస్కరణ దృక్పథం- ప్రొఫెసర్ జర్రా అప్పారావు ....................1
2. కందుకూరి రచనలు - సామాజిక విశ్లేషణ - ఆచార్య ఎస్. శరత్‌జ్యోత్స్నా రాణి ....................7
3. ముద్దియ విద్దె పెద్ద కార్యమన్న కందుకూరి - ఆచార్య జి. బాలసుబ్రమణ్యం....................11
4. కందుకూరి - గురజాడ: తులనాత్మక అధ్యయనం - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న....................15
5. స్త్రీ పునర్వివాహ నిర్వహణ దీక్షాదక్షులు కందుకూరి -ఆచార్య సజ్జా మోహన రావు....................19
6. "వ్యాస" వ్యాసుడు కందుకూరి - ఆచార్య ఎం.గోనా నాయక్....................22
7. ఆంధ్రకవుల చరిత్ర-సాహిత్య చరిత్రలకు మార్గదర్శి - డా॥ గుమ్మా సాంబశివరావు ....................26
8. వీరేశలింగం - మద్రాసుతో అనుబంధం - డా. విస్తాలి శంకరరావు ....................30
9. కందుకూరి వీరేశలింగం రచనలు - సంఘ సంస్కరణ - డా॥ తరపట్ల సత్యనారాయణ ....................33
10. వీరేశలింగం నాటక రచన మహిళాభ్యుదయం - ఆచార్య గోగినేని యోగప్రభావతీ దేవి ....................37
11. కందుకూరి వీరేశలింగం సాహిత్యం - స్త్రీ సంస్కరణ - డా॥ పప్పుల వెంకటరమణ ....................40
12. వీరేశలింగం గారు పత్రికారంగం ద్వారా చేసిన సేవ - డా॥ ఇస్తర్ల ప్రసూన కుమారి ....................43
13. స్త్రీ జనాభ్యుదయం వీరేశలింగం కృషి - డా॥ ఆర్. రామమోహనరావు ....................47
14. కారణజన్ముడు - కందుకూరి -డా॥ మొయిద హనుమంతరావు ....................50
15. కందుకూరి ప్రహసనాలు:'బ్రాహ్మ వివాహం'-డా॥ పులఖండం శ్రీనివాసరావు,భమిడిపాటి గౌరీశంకర్ ....................52
16. కందుకూరి సంఘసంస్కరణలు - సమాజసేవ - డా॥బి.సరస్వతి ....................55
17. కందుకూరి వీరేశలింగం నవలలు - స్త్రీల సమస్యల చిత్రణ- డా. ఒభిన్ని శ్రీహరి ....................58
18. ప్రథమాంధ్ర విమర్శకులు - కందుకూరి - డా॥ పొందరి లక్ష్మణరావు ....................62
19. కందుకూరి వీరేశలింగం నవలలు - స్త్రీల సమస్యల చిత్రణ.- డా. ఒభిన్ని శ్రీహరి ....................65
20. సంఘసంస్కరణ: కందుకూరి - డా. జడా సుబ్బారావు ....................68
21. వీరేశలింగం రచనల్లో.. స్త్రీల చైతన్యం - డా॥ మురహరరావు. ఉమాగాంధి ....................70
22. సత్యరాజా పూర్వదేశ యాత్రలు -కందుకూరి సంస్కరణ - డా॥ గుండ్లూరు వెంకట రమణ ....................73
23. వీరేశలింగం గారి సంగ్రహ వ్యాకరణం కొన్ని విశేషాలు - డా కానుకొల్లు బాలకృష్ణ ....................78
24. నాటి సమాజ ప్రతిబింబం - "కన్యాశుల్కం" ప్రహసనం - డా॥ ఇరపని మాధవి ....................80
25. పత్రికా రంగానికి నిజమైన పునాది 'వివేకవర్ధిని' - డా॥ పులపర్తి శ్రీనివాసరావు ....................83
26. లంకాద్వీపము కథా విశ్లేషణ -డా. నడపన వేంకటేశ్వర రావు....................85
27. ఆధునిక కవిత్వ అవసరాన్ని గుర్తించిన 'సరస్వతీ నారద విలాపము" - డా॥ గోనిపాటి ధర్మారావు ....................91
28. రాజశేఖర చరిత్రం - కందుకూరి సంఘసంస్కరణ దృక్పథం - డా॥ సి. హెచ్. ఎమ్. ఎస్. కుమారి ....................95
29. కందుకూరి కాలం నాటి సంస్కరణ సమాజాలు - ఆశయాలు - డా. పి. ముకుందరావు ....................99
30. కందుకూరి వీరేశలింగం గారి ఆంధ్రకవుల చరిత్రము:రచనా వైశిష్ట్యం - డా॥వారాది చిన్నారావు ....................102
31. కందుకూరి రాజశేఖర చరిత్రం - సామాజిక అంశాలు - డా॥ డి. ప్రవీణ ....................105

# కందుకూరి రాజశేఖర చరిత్రం - సామాజిక అంశాలు

డా॥ డి. ప్రవీణ
అసిస్టెంట్ ప్రొఫెసర్,తెలుగు శాఖ
డా॥ వి.ఎస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల
విశాఖపట్నం

చెప్పాలనుకున్న విషయాన్ని స్పష్టంగా క్లుప్తంగా చెప్పడానికి నవలా ప్రక్రియలో ఉన్నంత వీలు మరి ఏ ప్రక్రియలోనూ ఉండదు. నవలలో విషయ పరిధి ఎక్కువ, అందువలన సమాజాన్ని నవలలో ప్రస్ఫుటంగా చిత్రీకరించవచ్చు.

తెలుగులో తొలి నవలా రచయిత ఎవరు అనే ప్రశ్నకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి తెలుగులో అచ్చయిన మొదటి నవల కందుకూరి రాసిన రాజశేఖర చరిత్రం, ఆధునిక ఆంధ్ర సాహిత్యానికి ఆద్యులు, ఆంధ్ర సంఘ సంస్కరణకు ఆరంభకులు కందుకూరి వీరేశలింగం పంతులు. ఈయన సమకాలిక సమాజాన్ని తన నవలలో ప్రతిబింబించారు. సమాజంలో ఉండే లోపాలను తన నవలలో ఎత్తిచూపారు.

వీరేశలింగం రాజశేఖర చరిత్రం, సత్యవతీ చరిత్రం, సత్యరాజా పూర్వ దేశయాత్ర, లంకాద్వీపం అనే నవలల్లో సమాజం అనుభవిస్తున్న అనేక బాధలకు కారణమైన అంశాలను వివరించారు.

ఈయన స్త్రీవిద్య, వితంతు పునర్వివాహాలు, బాల్య వివాహాల నిర్మూలన, సతీసహగమన నిర్మూలన అనే అంశాలను ప్రధానంగా తీసుకున్నారు. సమాజంలో ఉండే మూఢ విశ్వాసాలను రూపుమాపడానికి సాహిత్యం ద్వారా ప్రయత్నించారు.

మానవుడు సామాజిక జీవి అని అరిస్టాటిల్ అన్నారు. “సమాజం అంటే శారీరకంగాను, మానసికంగాను సమాన ధర్మాలు కల వ్యక్తుల సముదాయం”. సమాజంలో తరతరాల నుంచి వంశ క్రమాను గతంగాను వచ్చు మానవుల ఆచార వ్యవహారాలు, అభిప్రాయాలు నడుస్తుంటాయి. సమాజంలో ఉండే వ్యక్తులు కొందు తమ ప్రయోజనాల కోసం సమాజాన్ని తప్పుత్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తారు.

వైదిక కాలంలో ఆర్యులు వ్యక్తుల శారీరక రంగును ఆధారంగా చేసుకొని వర్ణవ్యవస్థను ఏర్పాటు చేసారు. వీరేశలింగం తన రాజశేఖర చరిత్రంలో బ్రహ్మణ సమాజంను ఎక్కువగా చూపించారు.

**బ్రాహ్మణ వ్యవస్థ : గుళ్ళ నిర్వహణ:**

రాజశేఖర చరిత్రంలో జనార్ధన స్వామి ఆలయ ప్రస్తావన ఉంది. ఆ గుడిలో బాలభోగము జరిపిచడానికి రాజశేఖరుడు నెలకు రెండు రూపాయలు ఇస్తుండేవాడు. స్వాములు అధికంగా వస్తుండడం వలన ఆ డబ్బు సరిపోలేదు. దీపారాధనకు రాజశేఖరుడు ఇచ్చే రూపాయి చాలకపోతే పూజారి రూపాయి కలిపి జరిపిస్తున్నాడట, దేవతా ఉత్సవాలు ఎంత గొప్పగా జరిగితే అంత ఎక్కువగా పూజార్లకు ఆదాయం వస్తుంది. భక్తులు రావడం, కొత్త కొత్త పూజలు ప్రవేశపెట్టడం జరుగుతుంది. దేవుని వైభవం కూడా ఆ దేవుని పేరు ప్రతిష్ఠలకు సహాయపడుతుంది. అందుచేత జనార్ధన స్వామికి పొన్న వాహనం చేయిస్తే బాగుంటుందని పూజారి రాజశేఖరునికి చెప్తాడు. ప్రసాదాలు కానుకలు పూజార్లు ఎలా పంచుకుంటారో, స్వామి నామం ఎలా పెట్టారో, ఏ దేవుడు గొప్ప అనే విషయంలో వారిలో వారికి భేదాభిప్రాయాలు ఎలా ఉంటాయి అన్నది తెలుస్తుంది. తిట్టుకోవడం కొట్టుకోవడం జరుగుతుందని రాజశేఖర చరిత్ర గత విషయాల వలన తెలుస్తుంది. బ్రాహ్మణులలో కూడా వారి శాఖల మధ్య భేదం వలన కొట్లాటలు జరుగుతాయని ఇందులో చూపారు. దేవునికి పెట్టే నామంలో తేడాలను కూడా వారు భరించలేరు.

**మాన్యాలు:**

రాజశేఖర చరిత్రలో మాన్యపు భూముల గురించి ఉంది. దీనిలో రాజశేఖరునికి మాన్యపు భూములుండేవి. రాజశేఖరుడు అప్పుడప్పుడు గుడి పనులకు సహాయం చేస్తుండేవాడు. ఈ మాన్యాలను అమ్ముకోవడానికి గాని, తనకా పెట్టడానికి గాని హక్కు ఉన్నట్లు తెలుస్తుంది. ఈయన స్తోత్రాల కోసం, పేరు ప్రఖ్యాతల కోసం దానధర్మాలు చేసి బాకీ పడి మాన్యాలను పోగొట్టుకుంటాడు.

**భోజన ప్రియత్వం:**

పెళ్ళిళ్ళకూ, వ్రతాలకూ, నోములకు, సంతర్పణలకు బ్రాహ్మణులు అధికంగా ఖర్చుపెట్టడం ఈ నవలల్లో కనిపిస్తుంది. వీటిలో భోజన ఖర్చులు ఎక్కువగా ఉండటం కనిపిస్తుంది. రాజశేఖరుని ఇంట్లో రోజూ 20 మంది వరకు భోజనం చేసి వెళ్ళేవారు. వారు భోజన ప్రియులుగా చాలా సందర్భాలలో కనిపిస్తుంది

రాజశేఖర చరిత్రలో సోమయాజులు తాను స్త్రీ పాకం, పైగా నియోగిపాకం తినాల్సి వచ్చినే అని అసంతృప్తిని పైకి చెప్పినవాడు. ఇతనే కోమటి ఇంట్లో గృహ ప్రవేశానికి జరిపిన అన్న సంతర్పణకు వెళ్ళి భోజనం చేశాడు[1]. అనవసరంగా భోజనం కోసం ఇతరులను పొగిడేవారు ఇందులో కనిపిస్తారు.

**శాస్త్ర పరిజ్ఞానం:**

పంచాంగాలు చదవడం, జాతకాలు చూసి శుభాశుభాల్ని నిర్ణయించడం బ్రహ్మణులే చేసేవారు. రాజశేఖరుడు బ్రహ్మణుడైనా ఆయన కూడా ఉగాదినాడు పంచాంగ శ్రవణం చేయడానికి శాస్త్రులను పిలిపించాడు.[2] సీతకు దామోదరయ్య కొడుకు శంకరానికి పెళ్ళి చెయ్యాలనుకుని వాళ్ళ జాతకాలను చూసి చెప్పమని సిద్ధాంతికి చెప్తాడు. డబ్బులకు ఆశపడి ఇద్దరికి కుదరదని చెప్పినవాడు, రాజశేఖరుని మనస్తత్వం గమనించి ఆయనకు అనుకూలంగా చెప్తే సంభావన ఎక్కువ వస్తుందని ఇద్దరికీ బాగుందని మాట మారుస్తారు.[3] అంటే జాతకాలను తమకు నచ్చినట్లు మార్చి చెప్పినా సిద్ధాంతి మాటే వేదహక్కుగా భావిస్తారని తెలుస్తుంది. ఆనాటి కాలంలో చిన్న చిన్న మానసిక బలహీనతలతో సిద్ధాంతులు ఏవిధంగా సొమ్ము చేసుకునే వారో తెలుస్తుంది.

**జ్యోతిష్యం:**

సిద్ధాంతి పేరుతో కొందరు బ్రాహ్మణులు జాతకాలు చూడడం, జ్యోతిష్యం చెప్పడం, శకునాలు, గ్రహరాశి ఫలితాలు, జపశాంతి చెయ్యడం, శాస్త్రం చెప్పడం, వైద్యం చెయ్యడం నవలల్లో చాలా చోట్ల చూడవచ్చు. రాజశేఖర చరిత్రలో మొదటి ప్రకరణంలో ధవళేశ్వరానికి చుట్టుపక్కల వేరే సిద్ధాంతి లేకపోవడం సిద్ధాంతి ఇంటికి ప్రజలు వచ్చి "వర్షమెప్పుడని కాని, ప్రయాణమునకు ముహూర్తము పెట్టమని కాని, కొత్త బట్టలు కట్టుకొనుటకే దినము మంచిదని కాని, ఇల్లు కట్టుకొన నారంభించుటకే మాసమనుకూలమయినదని కాని....." అడిగే వాళ్ళతో ఆయన ఇల్లు నిండిపోయిందట. 4

**విధవా స్త్రీలు:**

"విధవాడపడుచు" అనే పదప్రయోగం బ్రాహ్మణ కుటుంబాల్లోనే కనిపిస్తుంది. చిన్న వయస్సులోనే ఆడపిల్లల్ని ముసలి వాళ్ళకిచ్చి చెయ్యడం వల్ల త్వరగా వైధవ్యం కలుగుతుంది. వైధవ్యం కలిగిన స్త్రీలు ఆ వయస్సులో కలిగే కోరికలు తీర్చుకోవడం వలన ఆ కుటుంబాన్ని సమాజంలో తక్కువగా చూడడమే కాకుండా కుటుంబాన్ని వెలివేసేవారు. అందువలన విధవలైన ఆడపిల్లలను వంటింటికి పరిమితం చేసి అందవికారంగా చేసేవారు. బ్రాహ్మణేతర కుటుంబాలలో విధవలు శుభకార్యాలకు రాకపోయిన అందరితో కలిసే ఉంటారు.

రాజశేఖర చరిత్రలో రాజశేఖరుని చెల్లెలు సుబ్బయ్య విధవ. వంటిల్లు ఆమెకు ప్రపంచం. రుక్మిణి భర్త చనిపోయాడని తెలియగానే బంధువులు రుక్మిణికి గుండు చేసి విధవను చెయ్యాలనుకుంటారు. కాని రాజశేఖరుడు ఒప్పుకోడు.[5]

ఇంకా రాజశేఖర చరిత్రంలో బ్రాహ్మణుల ఆచార వ్యవహారాలు, వారి అలంకరణలు వర్ణించారు. రాజశేఖర చరిత్రలో బ్రాహ్మణుల గురించేకాక వైశ్యులు, శూద్రులు, అస్పృశ్యులు, గొల్లవారు చాకలి మంగలి, కంసాలి, భోగంవాళ్ళ గురించి వివరించారు.

ఈ విధంగా రాజశేఖర చరిత్రం ఆనాటి సామాజికాంశాలను మనకు కళ్లకు కట్టినట్లు ప్రస్పుటం చేస్తుంది.

పాదసూచికలు:

1) రాజశేఖర చరిత్రం, పుట 50.51
2) రాజశేఖర చరిత్రం, పుట 40
3) రాజశేఖర చరిత్రం, పుట 47
4) రాజశేఖర చరిత్రం, పుట 26
5) రాజశేఖర చరిత్రం, పుట 57